ఆడుదాం ఆంధ్ర క్రీడలను పరిశీలించిన జేసీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నగర పంచాయతీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలను గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పురపాలిక అధికారులకు పలుసలహాలు, సూచనలు ఇచ్చారు. క్రీడాకారులకు అవసరమైన ప్రథమ చికిత్స, తాగునీరు, స్కోర్ బోర్డు తదితర సదుపాయాలను కల్పించాలని సూచించారు. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని జేసీ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్, మండల తాహసీల్దార్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 29, డిసెంబర్ 2023 | 8 పేజీలు

మన ఆలోచనలే... మన ఆవిష్కరణలు

రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం

రెండు రోజులపాటు విద్యార్థుల ఆలోచనలకు "ప్రేరణ" ఇవ్వనున్న ప్రదర్శనలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : "మన ఆలోచనలే.. మన ఆవిష్కరణలు" అని ఆటవిక జీవనం నుండి పరిణమించిన మానవిక వికాసమే "విజ్ఞానం" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్ భాష, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిలు సంయుక్తంగా పేర్కొన్నారు. గురువారం స్థానిక మరియాపురం సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాల నందు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్ భాష, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి, ఎస్‌సిఇఆర్‌టి ప్రతాప్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కత్తిరించి రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్ భాష మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ను కడప నగరంలో నిర్వహించుకోవడం ఎంతో సంతోషమని అన్నారు. ఈరోజు విద్యార్థిని విద్యార్థులకు ఒక పండగ రోజు అని విద్యార్థి దశలో తాను విద్యార్థిగా ఉన్నప్పుడు ఒక సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేయడం అంటే పాఠశాలల్లో గాని ఆ నగరంలో ఒక పండగ వాతావరణం ఉండేదని అన్నారు. అలాంటిది ఈ రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శన కడప నగరంలో నిర్వహించడం శకరమైన విషయమని అన్నారు. పెద్ద సంఖ్యలో ఈ రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్ ప్రదర్శనకు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు హాజరు కావడం జరిగిందని అన్నారు. రాష్ట్రస్థాయి నుండి కూడా విద్యార్థినీ విద్యార్థులు తమ తమ ఆవిష్కరణలను ప్రదర్శించేందుకు రావడం జరిగిందన్నారు. భవిష్యత్ తరాలన్నీ కూడా సైనే ఆధారపడి ఉన్నాయని, పూర్వ శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని ఈ ప్రదర్శనకు వచ్చిన విద్యార్థుల ఆవిష్కరణలను అభినందించాలని చెప్పారు. ముఖ్యమంత్రి ఉద్దేశం కూడా ప్రతి పేదవాడు ఉన్నత చదువులు చదవాలని, చదువుకు పేదరికం అడ్డుకాకూడదని అన్ని ప్రభుత్వ పాఠశాలలను రివెంద్ చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులు సృజనాత్మక ఆలోచన విధానాలతో ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రతిభ పాట వాలను వెలికి తీయడానికి ఈ ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కడప నగరంలో -2లో

నిరంతరం పటిష్టమైన

నిఘా ఉండాలి

- ఈవీఎం గోడాన్ తనిఖీ చేసిన అన్నమయ్యజిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24-7 ప్రకారం నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా రాయచోటి పట్టణం మార్కెట్ యార్డ్ లో ఉన్న ఈవీఎం గోదామును గురువారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల సమక్షంలో గోదాము లోపల భద్రపరిచిన ఆయా ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా చర్యలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాకు మొత్తంగా 4893 బియులు, 4220 సియూలు, 4847 వివి ప్యాట్ లు వచ్చాయని వీటన్నిటిని ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇప్పటికే మొదటి దశ తనిఖీ పూర్తి -2లో

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బండి చలపతి ఎన్నిక

విశాలాంధ్ర-పీలేరు: విజయవాడలో నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశానికి జాతీయ నాయకత్వం హాజరైయి బండి చలపతి ని ఏకగ్రీవంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు.తిరుపతి జిల్లా చిన్నగొట్టిగళ్ళు మండలం, యండపల్లి వారి పల్లి లో ఒకసాధారణ కుటుంబం లో పుట్టి హై స్కూల్ స్థాయి నుంచి విద్యార్థులు కు సహాయం చేసే దృక్పధం తో నాయకత్వ చొరవ చూపేవాణి, తర్వాత ఇంటర్ మీడియట్ పీలేరు ప్రాంతం లో ప్రియదర్శిని జూనియర్ కాలేజ్ లో చదువుకునే సమయం లో విద్యార్థులకి బస్ లు సమయానికి అందుబాటులో ఉండేలా పోరాటం చేసి విజయం సాధించగా ఆ సమయం లో మద్దతుగా నిలిచినా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం లో సాధారణ సభ్యులు 2011 లో సభ్యత్వం తీసుకోవడం జరిగింది.. తధనంతరం డిగ్రీ చదువు కోసం తిరుపతి లోని ఎస్వి ఆర్ట్స్ కాలేజ్ లో డిగ్రీ చదువుకునే సమయం లో కళాశాలలో అన్యాయం గా డిటైన్ చేసిన విద్యార్థులకి న్యాయం చేయాలనీ విద్యార్థులందరిని సమీకరించి పోరాటం చేస్తున్న నేపథ్యం లో నను జిల్లా నాయకత్వం గుర్తించి కళాశాల అధ్యక్షులు గా మొదట ఎన్నుకోవడం జరిగింది.. తర్వాత ఆర్ట్స్ కాలేజ్ కార్యదర్శి గా తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి గా తర్వాత ప్రాఖ్యాతి కాంచిన ఎస్వి యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి ఎన్నికై యూనివర్సిటీ లో అనేక విద్యార్థి సమస్యలని పరిష్కారం చేయడం జరిగింది.. ఉమ్మడి చిత్తూరు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు గా జిల్లా ప్రధాన కార్యదర్శి పని చేసి జిల్లా విడిపోయిన తర్వాత తిరుపతి జిల్లా మొదటి ప్రధాన కార్యదర్శి పని చేసారు..జిల్లాలో నూతన జూనియర్ కాలేజ్ ఏర్పాటుకోసం, సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యల కోసం, విద్య హక్కు చట్టం అమలులో అనేక పోరాటాలు చేసి దాదాపు గా 17 పైగా కేసులు టీటీడీ విద్యార్థుల కు న్యాయం మైన సమస్యలు పరిష్కారం కోసం రెండు సార్లు 5రోజులు పాటు తిరుపతి సబ్ జైలుకు వెళ్ళటం ఇవన్నీ -3లో

పోస్ట్ కార్డులతో అంగన్‌వాడీల

నిరసన

సుండుపల్లిలో వంటావార్పు

వైఎస్ఆర్ జిల్లా వేంపల్లిలో ఎద్దుకు వినతిపత్రం

-వార్తలు లోపలిపేజీల్లో

ఎన్నికలకు సన్నద్ధం కావాలి

- జిల్లాలో ఎలాంటి ఘటనలకు తావుండకూడదు

-రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లపై నిరంతరం నిఘా ఉంచాలి

ఎస్పీ సిద్దార్థ్ కౌశల్

విశాలాంధ్ర -కడప : రానున్న ఎన్నికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని, ఎలాంటి ఘటనలు జరగడానికి వీల్లేకుండా భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని 'పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో' సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ రౌడీ షీటర్లకు ట్రబుల్ మాంగర్లకు, చెడు నడత కలవారికి క్రమం తప్పకుండా కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. వారి కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. జిల్లాలో వివిధ క్రిమినల్ కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న రౌడీ షీటర్లకు సాక్షాధారాలతో శిక్షలు పడేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు. న్యాయ స్థానాల్లో తగిన సాక్షాధారాలతో రౌడీ షీటర్లకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటే తద్వారా వారి అక్రమ కార్యకలాపాలకు, దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేసేందుకు వీలవుతుందని ఎస్.పి తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్)తుషార్ డూడి, ప్రొద్దుటూరు ఎ.ఎస్.పి ప్రేర్నా కుమార్, జిల్లాలోని డి.ఎస్.పిలు, సి.ఐలు పాల్గొన్నారు.

విజయ్ ప్రీమియర్ లీగ్‌లో సలావుద్దీన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : క్రీడలను ప్రోత్స హిస్తు క్రీడాకారుల కు ఉత్సాహపరుస్తూ ఎన్నో క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహిస్తున్న తారిక్ అలీ అభినందనీయుడు అని ప్రముఖ సంఘ సేవకుడు సలావుద్దీన్ అన్నారు. ఈ మేరకు ఐపీల్ క్రీడాకారుడు పైడికాల్వ విజయ్ పేరుతో కడప కే ఓ ఆర్ ఎం క్రికెట్ మైదానంలో విజయ్ ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెం ట్ రెండవ మ్యాచ్ కు అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సలావుద్దీన్ క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి టోర్నమెంటును ప్రారంభించారు. అనంతరం అయన మీడియాతో మాట్లాడుతూ. ప్రముఖ క్రికెటర్ విజయ్ కుమార్ కడప క్రికెట్ అభివృద్ధిలో ఎంతగానో ఉపయోగ పడ్డారని తెలిపారు.యువ క్రీడాకారులకు సూచనలు,సలహాలు ఇవ్వడంలో ఇప్పుడు ముందున్నారని గుర్తు చేశారు.అనంతరం తారిక్ అలీ మాట్లాడుతూ విజయ్ క్రికెట్ లీగ్ 2023 డిసెంబర్ 22 నుండి కడప జిల్లా నుండి 14 జట్లు పాల్గొంటాయని తెలిపారు. ఈ విజయ్ ప్రీమియర్ లీగ్ ద్వారా యువతకు రక్త దానం పై అవగాహనా కల్పించుందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్ర మంలో ఆల్క్ లైన్ వాటర్ మ్యానుఫ్యాక్చ ర్ అధినేత సందాని,గుడ్ మ్యానర్స్ ఎంటర్ ప్రైసెస్ అధినేత ఫక్రుద్దీన్,సంఘ సేవకుడు మౌల అలీ సయ్యిద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేద కుటుంబం సొంతిల్లు నిర్మించుకోవాలి: వైసీపీ

విశాలాంధ్ర-లింగాల: ప్రతి పేద కుటుంబం సొంతిల్లు నిర్మించు కోవాలని వైసిపి కడప పార్ల మెంటరీ సెక్రెటరీ సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆయన సతీమణి మాజీ ఎంపీటీసీ లక్ష్మీనారాయణ మ్మ దంప తులు పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గం లింగాల గ్రామంలో సొంతిల్లు నిర్మించుకున్న శివ నారాయణమ్మ గృహ ప్రవేశానికి గురు వారం వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సొంతిల్లు నిర్మించుకున్న శివన్నారాయణమ్మకు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబం సొంతిల్లు నిర్మించుకోవాలన్నదే ముఖ్యమంత్రి జగన్ ఆశయమన్నారు. సీఎం ఆశయానికి తాము అనుగుణంగా నడుచుకుంటూ తమ శక్తి మేరకు పేదలకు సహాయ సహకారాలు అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడ గుడిసె అనేది లేకుండా చూడటమే జగనన్న లక్ష్యమన్నారు. ఆ దిశగా పేదల కోసం మంత్రి జగన్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని వారు ఆకాంక్షించారు.

వేంపల్లిలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డా.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక,లౌకిక,స్వామ్యవాద పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక నవభారత నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించిదన్నారు. గాంధీ, నెహ్రూ,పటేల్,నేతాజీ, నీలం సంజీవరెడ్డి,ఇందిరమ్మ, సోనియా గాంధీ లాంటి గొప్ప నాయకులు నాయకత్వం వహించిన పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగపు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధృవకుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ త్యాగధనుల పార్టీ అని ఈ పార్టీలో ఉండడం గర్వ కారణం అన్నారు. రాబోవు ఎన్నికల్లో అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, చెన్నకేశవ, ఉత్తన్న,సుబ్బారాయుడు, బద్రి,రాఘవయ్య,పీర్ భాషా,మాస్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

యువత శక్తివంతంగా ఎదగాలి

విశాలాంధ్ర-రాజంపేట : యువత క్రీడారంగం, రాజకీయ రంగమే కాక అన్ని రంగాల లోనూ రాణించి శక్తివంతం గా ఎదిగి దేశ అభ్యున్నతి కోసం పాటుపడాలని జనసేన పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ అన్నారు. గురువారం వీరబల్లి మండలానికి చెందిన ఈడిగ పల్లె, వడ్డి పల్లె గ్రామాల యువకుల కోరిక మేరకు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వారి గ్రామాలలో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ కు సాధన కోసం మలిశెట్టి వెంకటరమణ ఇరుజట్ల కెప్టెన్లకు ఒక్కొక్కరికి రూ 10 వేలు చొప్పున రూ 20 వేలు క్రికెట్ కిట్లు కొనుగోలు కోసం చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఇండేన్ గ్యాస్ వద్ద గల తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలు, చదువు పట్ల మక్కువ పెంచుకొని, ప్రతి దినము వ్యాయామం చేస్తూ శరీరాన్ని ఆరోగ్యం గా, సౌష్టవం గా ఉంచు కోవాలని సూచించారు. ఎన్నికల వేళ నేతలు వెదజల్లే డబ్బులు కోసం ఆశ పడకుండా రోడ్లు, పారిశుధ్యం, మంచినీటి వసతి వంటి అభివృద్ధి పనుల కోసం అధికారులను, నేతలను నిలదీయాలని అన్నారు. రానున్న ఎన్నికల లో టిడిపి, జనసేన కూటమిని అత్యధిక మెజారి టీతో గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమం లో జనసేన చేనేత వికాస రాష్ట్ర కార్యదర్శి రాటాల రామయ్య, లీగల్ సెల్ అధ్యక్షులు సుబ్బరాయుడు, పోలిశెట్టి రజిత, వీరబల్లి మండలం వడ్డీ పల్లె క్రికెట్ జట్టు కెప్టెన్ బాలచంద్ర, ఈడిగపల్లె జట్టు కెప్టెన్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలకు చేరిన రాములోరి అక్షింతలు

విశాలాంధ్ర-లింగాల: అయోధ్య రాములోరి అక్షింతలు లింగాలకు చేరాయి, వీటిని మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చేరవేసేందుకు దిగువలింగాలలో సిద్ధంగా ఉంచినట్లు నిర్వాహకులు జగన్నాథరావు, మహేశ్వర్ రెడ్డి సాయినాథరెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దిగువలింగాల రామాలయం వద్ద ఉన్న అక్షింతలను డిసెంబర్ 30 వ తేదీ లోపల తీసుకెళ్లాలని 31వ తేదీ మండలంలోని అన్ని గ్రామాలలో శ్రీ రామాలయం వద్ద ఉంచి అయోధ్యలోని శ్రీరామగుడి సన్నిధి నుంచి అక్షింతలు లింగాలలోని దిగువ లింగాల రామాలయం వద్దకు వచ్చాయన్నారు.. అక్షింతలను లింగాల మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన భక్తాదులు ఇద్దరు వచ్చి అక్షింతలు తీసుకొని ఆ గ్రామంలో భజనలతో కాని బ్యాండ్ సన్నాయిలతో కానీ ఊరేగింపుగా జైశ్రీరామ్ జైశ్రీరామ్ జైశ్రీరామ్ అనే నామకరణతో తీసుకువెళ్లి డిసెంబర్ 31వ తేదీ ఆ గ్రామ శ్రీరామాలయం సన్నిధిలో ఉంచి అక్కడ నుంచి జనవరి 1వ తేదీ నుండి 5వ తేదీ లోపల ఆ గ్రామ భక్తాదులు ప్రతి ఇంటికి వెళ్లి అక్షింతలు, కరపత్రాలు, శ్రీరాముని ఫోటో,ప్రతి ఇంటికి పంపిణీ చేసి శ్రీ అయోధ్య శ్రీరాముల స్వామివారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

కావున ఈ విషయాన్ని గమనించి మండలంలోని అన్ని గ్రామాల ఆలయాల కమిటీ నిర్వాహకులు దిగులింగాల రాముల గుడి వద్దకు వచ్చి అక్షింతలు తీసుకెళ్లవలసినదిగా విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు లింగాల మండల ప్రముఖులు నెంబర్లను జగన్నాథరావు 9490292169, .మహేశ్వర్ రెడ్డి 9515919745, సాయినాథ రెడ్డి 9581818195 సెల్ నంబర్లను సంప్రదించాల్సిందిగా వారు కోరారు.

ప్రతి పేదవాడికి వైద్యం అందాలి

విశాలాంధ్ర-చెన్నూరు : ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందాలనదే ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశమని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్యలు పేర్కొన్నారు. గురువారం వారు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆరోగ్యశ్రీ కార్డుల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య మాట్లా డుతూ పేదవాళ్లు సరైన వైద్యం అందక మరణించ కూడదని భావించిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ అనే పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. దీని ద్వారా ప్రతి పేదవాడికి ప్రతి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని తీసుకు రావడం జరిగిందన్నారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టగానే ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత బలోపేతం చేయడమే కాకుండా ఎన్నో వేల వ్యాదులను అందులో చేర్చి తండ్రికి తగ్గ తనయునిగా చరిత్రకెక్కాడని వారు తెలియజేశారు. 5 లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీ పథకాన్ని ఇప్పుడు 25 లక్షలకు చేసినటువంటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రమణ్యం శర్మ, పంచా యతీ సెక్రెటరీ రామసుబ్బారెడ్డి, డాక్టర్ సిహెచ్ వంశీకృష్ణ, సొసైటీప్రెసిడెంట్ అల్లిశ్రీరామ్మూర్తి, చంద్ర, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

మన ఆలోచనలే.. మన ఆవిష్కరణలు

(మొదటి పేజీ తరువాయి) నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని, విద్యార్థులు తమ విద్యలో సాధన చేస్తూ సృజనాత్మక ఆలోచన విధానం పెంచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజద్ భాష, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి,ఎస్ సి ఇ ఆర్ టి ప్రతాప్ రెడ్డిల చేతుల మీదుగా రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శన గదులను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించడం జరిగింది. ప్రదర్శనలలో ఉంచిన ప్రదర్శనలపై విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మహేశ్వర రెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజం, రాష్ట్ర ఉద్యాన శాఖ రహదారులు సంబటూరు ప్రసాద్ రెడ్డి, ఎంఈఓ నారాయణ, ఇతర అధికారులు, కార్పొరేటర్ షేక్ మొహమ్మద్ షఫీ, నాయకులు నారపరెడ్డి సుబ్బారెడ్డి అహమ్మద్, ఎల్లారెడ్డి, ఉపాధ్యాయులు, 26 జిల్లాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కలకత్తాలో జాతీయ సమావేశంలో ఏపీఎన్జీఓ నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : 30 వ తేదీ వరకు కలకత్త లో నేషనల్ కౌన్సిల్ సమావేశం నకు ఏపియన్జివో రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి కె.వి శివా రెడ్డి ఆధ్వర్యంలో వైస్సార్ కడప జిల్లా నుండీ జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్య క్షులు వై. ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి.రవికుమార్, కోశాధికారి పి.నిత్య పూజయ్య. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండీ 35 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కౌన్సిల్ సమావేశం లో ప్రధాన డిమాండ్స్ వెంటనే అములు చేయాలనీ స్పోర్ట్స్ స్టేడియం నుండీ భారీ ర్యాలీ తో నినాదాలు చేస్తూ దేశం లోని అన్ని రాష్ట్ర ఉద్యోగ సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

ఎంసీఏ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వ విద్యాలయ ప్రప్రథమ ఎంసీఏ బ్యాచ్ (2007-2010) పూర్వ విద్యార్థుల సమ్మేళనం విద్యాలయ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాతృశాఖకు ఎల్ఈడీ టీవిని బహూకరించారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రధానాచార్యులు. ఆచార్య ఎస్.రఘునాధరెడ్డి మాట్లాడతూ 13 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు ఈ విధంగా కలవడం, విద్యాలయాన్ని గుర్తు చేసుకొని విభాగానికి సహకరించడం ఆనంద దాయకమన్నారు. అలాగే పూర్వ విద్యార్థులు విశ్వ విద్యాలయాభివృద్ధికి తోడ్పాటు నందించాలని ఆకాంక్షించారు. కంప్యూటర్ సైన్స్ విభాగాదిపతి డా.బి. రెడ్డయ్య మాట్లా డుతూ ప్రస్తుత విద్యార్థులకు, విభాగానికి తోడ్పాటు అందించాలని కోరారు. పూర్వ విధ్యార్థి వీర మల్లు, పార్ధ సారథి (యు.ఎస్.ఏ.) మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ విభాగానికి మా వంతు సహకారం అందిస్తామన్నారు. అలాగే ప్రస్తుత విద్యార్థులకు ఉద్యోగాలు పొందడంపై పలు సూచనలు చేశారు. ఈ కార్య క్రమంలో పూర్వ విద్యార్థినిలు వినోద్ కుమార్ భట్టు (కాప్జమిని), బుక్కన ఓబులేసు (మెక్సికో) నాగదాసరి నాగ వంశీ కృష్ణ (టీసీఎస్), పెంటి కళ్యాణ్ రామ్ (విప్రో) పోసా నాగేంద్ర (లెక్చరర్), ఎం లక్ష్మీదేవి(సీనియర్ బ్యాంక్ మేనేజర్ ఏపీజీబీ) ఎ. స్వర్ణ ప్రతిమ (టి.జి.బి), అమరేశ్వరి (డిప్యూటి తహసిల్దార్) తలతరులు పాల్గొన్నారు.

శ్రీ అనంత తిరుమలనాథ స్వామి దేవాలయం.
మామిళ్ళపల్లె గ్రామం, కలసపాడు మండలం. వైయస్సార్ కడప జిల్లా.
e- procurement tender, NITNo.P1/COE/23/40/2023-35 Dt 18/10/2023.
దేవాలయ పున నిర్మాణం కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది.
వివరాలకు. https:tender.apeprocurement.gov.in వెబ్ సైట్ ను చూడగలరు.
ఇట్లు,
ధర్మకర్త
చాటకొండు బాలకృష్ణ 7659825690

వృద్ధురాలికి రక్తదానం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప పట్టణంలోని స్థానిక రిమ్స్ హాస్పిటల్ నందు రెడ్డమ్మ అనే 66 సం వృద్ధురాలికి ఒ పాజిటివ్ రక్తం అవసరమని వారి కుటుంబ సభ్యులు జే.బీ.వీ.ఎస్ ది ప్రిజర్వేర్ సేవా సమితి సభ్యులను సంప్రదించగా వారు స్పందించి ఒ పాజిటివ్ బ్లడ్ ని ఇంద్రసేనారెడ్డి అనే దాత సహాయంతో వారికి అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా బ్లడ్ బ్యాంక్ అధికారి మాట్లాడుతూ అత్యవసరంలో ఉన్న ఈ వృద్ధురాలికి రక్తదానం చేయడం ఎంతో ఆనందంగా ఉంది అనీ ఈ కాలంలో యువత రక్తదానం చేయాలంటే వారు చేయగలిగిన స్థితి ఉన్న,మేము చేయలేము మాకు ఏదో అవుతుంది అనే ఒక నెగిటివ్ థాట్ లో ఉంటారని ఆ నెగెటివిటీని అధిగమించి ఒక మనిషి ప్రాణాన్ని కాపాడాలని ఈ కాలంలో రక్తదానం మించిన మరో దానం లేదని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అశోక్ మాట్లాడుతూ అస్వస్థ స్థితిలో ఉండి రక్తం అవసరమైన వారికి తమ వంతు కృషిచేసి రక్తదానం చేయడంలో ఎప్పుడు వారు మరియు వారి సభ్యులు ముందుంటా రని ఆయన తెలిపారు. ఆదుకుంటున్న సంస్థ ప్రతినిధుల్ని సంస్థ సభ్యులను రిమ్స్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ అధికారులు, సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఆశిక్, సోలమన్, లక్ష్మీకాంత్, మునివర్ధన్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాలలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర – రాజంపేట: బీసీ బాలికల వసతి గృహాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరిం చాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపో గులు ఆదినారాయణ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నాలుగు నెలలకు ఒకసారి వసతి గృహాలను తనిఖీలు చేస్తున్నప్పటికీ విద్యార్థుల సమస్యలను మాత్రం అధికారులు పరిష్కరించలేదన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన స్థానిక ఎమ్మెల్యే కూడా వసతి గృహాలపై దృష్టి పెట్టకపోవడం ఆశ్చర్యం అన్నారు. బీసీలపై కపట ప్రేమను ప్రదర్శిస్తున్న నేతలు కూడా విద్యార్థుల సంక్షేమాన్ని పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సత్వర చర్యలు తీసుకొని బీసీ గృహాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, యువమోర్చా నాయకులు పి సూర్యచంద్ర, ఓబీసీ పట్టణ ప్రధాన కార్యదర్శి రమణ పాల్గొన్నారు.

..నిఘా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి) చేయడం జరిగిందన్నారు. ఇందులో 4817 బియా లు బాగున్నాయని, 76 డిఫెక్ట్ వచ్చాయని, అలాగే 4140 సీయూలు బాగున్నాయని, 80 డిఫెక్ట్, అదేవిధంగా 4770 వివి ప్యాట్ బాగున్నాయని, 77 డిఫెక్ట్ ఉన్నట్లు తెలిపారు. డిఫెక్ట్ ఉన్న బియులు, సియులు, వివి ప్యాట్ లను తిప్పి పంపడం జరిగిందని పేర్కొన్నారు. ఈవీఎం యంత్రాలకు కల్పించిన భద్రత పట్ల రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, అర్డీఓ రంగస్వామి, తాసిల్దార్ ప్రేమంత్ కుమార్, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ కృష్ణమోహన్, టిడిపి భాను గోపాల్ రాజు, బిజెపి శివప్రసాద్, బీఎస్పీ యుగంధర్, జనసేన రియాజ్, ఐయూఎంఎల్ ఎస్ఎస్ భాష తదితర రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మైదానం శుభ్రతపై క్రీడాకారుల వర్షం

విశాలాంధ్ర -కమలాపురం : స్థానిక సిఎస్ఐ టౌన్ చర్చ్ క్రీడా మైదానం శుభ్రతపై క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రవీ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రికెట్ క్రీడా పోటీలకు తన సొంత నిధులతో డోజర్ యంత్రంతో మైదానంను శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడుదాం ఆంధ్ర క్రీడాకారులు స్థానిక ఎమ్మెల్యే జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

పోస్ట్ కార్డులతో అంగన్వాడీలు నిరసన

విశాలాంధ్ర – కమలాపురం : స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణలో ఏఐటియుసి నాయకురాలు రాణి జ్యోతి సిఐటియుసి నాయకురాలు ఆర్ లక్ష్మి ఏఐటీయూసీ సిఐటియుసి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు ఆధ్వర్యంలో గురువారం 17రోజు నిరసన కార్యక్రమాన్ని లో భాగంగా పోస్ట్ కార్డులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ సిఐటియుసి నాయకులు మాట్లాడుతూఅంగన్వాడి ఆవేదన రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఏమాత్రం స్పందించకపోవడం చాలా బాధాకర విషయం అన్నారు. 17 రోజులు పూర్తయితున్నప్పటికీ అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా అంగడిన్వ లరాష్ట్రప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ప్రభుత్వం వారి వేతనాలను మాత్రం పెంచలేదన్నారు. తాజాగా సుప్రీంకోర్టు 20 22 ఏప్రిల్ 21నఅంగన్వాడిలందరికీ చట్టం 1972 ప్రకారం మూడు నెలలుగా చర్యలు తీసుకోవాలని తీర్పునిచ్చింది. సమ్మె చేస్తున్న కార్మికులను బెదిరించడం వర వారి పనిని బయట వారితో చేయించడం సమ్మెను విరివించడం ప్రయత్నించడం ఇటువంటి పరిశ్రమకు వివాదాలు చట్టప్రకారం నేరం అనే విషయంఅని ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఈనెల 12వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం కంటే వెయ్యి రూపాయలు అదనంగా వేతనం పెంచుతామని గతంలో ఈ సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ గా మార్చాల నేవి ప్రధాన డిమాండ్లు. వీటితోపాటు కేంద్రంతో ముడిపడిన కనీస వేతనం రూ.26 వేల అందరికీ పెన్షన్, తమను ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించాలనే డిమాండ్లు ఉన్నాయి. జగన్ ఇచ్చినటువంటి హామీ మేరకు అదనంగా వెయ్యి రూపాయలు కలపడం అంటే టీచర్ కు రూ.3,150 ఆయాకు రూ.1,800 అదనంగా ఈ ప్రభుత్వం ఇప్పటికే పెంచి ఉండాలి. పెరిగిన ధరలకనుగుణంగా కరువు భత్యం కింద మరో రూ .3,630 పెంచాలి. తాజాగా సుప్రీంకోర్టు 2022 ఏప్రిల్ 21న అంగన్వాడీ లందరికీ గ్రాట్యుటీ చట్టం 1972 ప్రకారం గ్రాట్యుటీ చెల్లించేలా మూడు నెలలలోగా చర్యలు తీసుకోవాలని తీర్పునిచ్చింది. సమ్మె చేస్తున్న కార్మికులను బెది రించడం, వారి పనిని బయట వారితో చేయించడం, సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించడం వంటివి పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం నేరం. ఇటువంటి నేరాలకే నేడు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంటోంది.

సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం

– భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలు – అట్టహాసంగా బైక్ ర్యాలీలు

విశాలాంధ్ర-రాయచోటి : అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సుయాత్ర అట్టహాసంగా ప్రారంభమై విజయవంతంగా ముగిసింది. గురువారం రాయచోటి కేంద్రంగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ యాత్రను డిప్యూటీ సీఎం అంజాద్ భాష జెండా ఊపి ప్రారంభించారు. ఈ యాత్రలో శాసనమండలి డిప్యూటీ చైర్పర్సన్ జకియా ఖానమ్, ఎంపీ నందిగం సురేష్, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే కొర ముట్ల శ్రీనివాస్ లు, ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, రమేష్ యాదవ్, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష స్థానిక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దేశ చరిత్రలో సామాజిక న్యాయాన్ని ధర్మాన్ని పాటించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనే కొనియాడారు. నాలుగున్నర సంవత్సరాల కాలంలో వైయస్సార్ పార్టీ చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్ర మాలతో ప్రజలకు జరిగిన అభివృద్ధిని వారు వివరించారు. అలాగే రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల ప్రజలకు జరిగిన సామాజిక న్యాయాన్ని జగనన్న పాలనలో అందుతున్న వైనాన్ని తెలియపరిచారు. తమ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు కల్పించిన ఘనత రాష్ట్ర చరిత్రలోనే కాకుండా దేశ చరిత్రలోనే లేదన్నారు. డిప్యూటీ ద్వారా ప్రజలకు చెందిన ఆర్థిక సాయాన్ని విసిదీకరించారు. పేద మధ్యతరగతి వర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమా లలో అడుగడుగున పెత్తందారి పోకడలు ఉన్న పార్టీలు అడుగు అడుగునా అడ్డుపడుతున్నా ఎక్కడ వెనకడుగు వేయలేదన్నారు. ఈ నాలుగేళ్ల సామాజిక విజయాన్ని బస్సుయాత్ర ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి నియోజక వర్గం లోని నాయకులు, కార్యకర్తలు, పలువురు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అభాగ్యుడికి అంత్యక్రియలు

విశాలాంధ్ర-కాశినాయన : అయినవాళ్ళు ఆదరించలేదు..కడ చూపు కూడా రాలేదు.. అక్కున చేర్చుకుని ఆదరించి అండగా నిలిచింది వివేకానంద సేవాశ్రమం. మండ లంలోని ఓబులాపురం గ్రామం సమీపంలోని సగిలేరు నది ఒడ్డున ఉన్న వివేకానంద సేవా శ్రమంలో తీరుతున్న గుర్రయ్య (70) అనే అభాగ్యుడికి వివేకానంద ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు అంత్యక్రియలు నిర్వహించారు. మూడు సంవత్సరాల క్రితం గుర్రయ్య తన బిడ్డలు ఆదరించటం లేదని వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామ కృష్ణారెడ్డిని ఆశ్రయం కల్పించమని వేడుకు న్నాడు. ఆయన గుర్రయ్య ను ఆదుకుని ఆశ్రయం కల్పించాడు. గుర్రయ్య గురువా రం మృతి చెందడతో సేవాశ్రమం నిర్వాహ కురాలు ముత్యములు రామతులసి ఓబులాపు రం వెల్ఫేర్ అసిస్టెంట్ మనోజ్, సంస్థ ప్రతినిధులు పీరారెడ్డి, గుర్రప్ప లతో కలిసి అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా..

(మొదటి పేజీ తరువాయి) గుర్తించిన రాష్ట్ర, జాతీయ నాయకత్వం బండి చలపతి ని ఏనుకోవడం పట్ల పలువురు ప్రజాసంఘాల నాయకులు మేధావులు స్నేహితులు హర్షం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా బండి చలపతి మాట్లాడుతూ ఉమ్మడి, చిత్తూరు, తిరుపతి లో విద్యార్థుల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేసారని తన పైన నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపద్యక్షులుగా ఏనుకునందుకు సిపిఐ తిరుపతి జిల్లా పార్టీ కి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న కాలం లో విద్యార్థుల పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తానని, తను పుట్టి పెరిగి చదువుకున్న చిన్నగొట్టిగల్లు మండల ప్రజలకు సేవచేయా లని ఉందని మండల యువకులు ప్రజలు ఆశీర్వదిస్తే రానున్న జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతానని తెలియచేసారు.

ఆంధ్ర పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాజంపేట శాసన సభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి ఒంటిమిట్ట మండల కేంద్రం నందు ఆడదాం ఆంధ్ర అనే కార్యక్రమానికి వస్తుండగా ఒంటిమిట్ట ఎంపీపీ గద్దం జనార్ధన్‌రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షుడు, రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి దుశ్శాలువతో సన్మానించి వారిని గజమాలతో సత్కరించి ఘనస్వాగతం పలికి క్రికెట్ పోటీలను ప్రారంభించాలని కోరారు. ఒంటిమిట్ట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల క్రీడా మైదానం నందు క్రికెట్ పోటీలను ప్రారంభిం చారు. ముందుగా ఇరుజట్లు క్రీడాకారులను పరిచ యం చేసుకుని వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయ కులతో కలిసి ఎమ్మెల్యే కొద్దిసేపు క్రికెట్‌ను ఆడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో నిన్నటి నుంచి ప్రారంభమైన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలతో రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా ప్రారంభమ య్యాయని ఇవి దేశ చరిత్రకే ఓ మచ్చుతునకగా విలుస్తాయన్నారు. 47 రోజుల పాటు జరిగే ఈ క్రీడా పోటీల పండుగలో గ్రామీణ యువ క్రీడాకారు లు పాల్గొని తమ ప్రతిభా పాఠవాలను చాటు కోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసి దేశానికి పరిచయం చేయాలన్నదే మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమ న్నారు. ఈ అవకాశాన్ని యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఒంటిమిట్ట మండల అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ మండల కన్వీనర్ గజ్జల శ్రీనివాసులు రెడ్డి, జేసిఎస్ మండల కన్వీనర్ రఘురాం రెడ్డి, ఎంపీటీసీ నారాయణ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రఫీ, స్కూల్ చైర్మన్ అస్మత్, సర్పంచులు కత్తి. సుజాత, వెంకట్ రెడ్డి, భాషా, చంద్ర, తక్కోలి శివారెడ్డి, లంక రామ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కట్టా నారాయణ, భాస్కర్ రెడ్డి, బ్రహ్మానంద్ రెడ్డి, మంత్రి శివారెడ్డి, మాజీ సర్పంచ్ కె.వి వెంకటసుబ్బయ్య, సిద్ధవటం మండల యూత్ కన్వీనర్ వావిళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు, రావుల సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.

అరెమ్స్ డెంటల్ హాస్పిటల్ ప్రారంభం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం బ్లూ డైమండ్ హోటల్ పక్కన అరెమ్స్ డెంటల్ హాస్పిటల్ ను గురువారం రిటైర్డ్ డిఎంహెచ్వో రామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ శరత్ రెడ్డి డెంటల్ సర్జల్లో ఎంతో అనుభవం కలిగిన ప్రముఖ డాక్టర్గా పేరు పొందారన్నారు. అలాగే ఆయన వివిధ రాష్ట్రాలలో డెంటల్ హాస్పిటల్లో చికిత్సలు పనిచేశారని తెలిపారు. అనంతరం డాక్టర్ శరత్ రెడ్డి మాట్లాడుతూ మా హాస్పిటల్ నందు అధునాతన పద్ధతిలో చికిత్స చేయబడునున్నారు రూట్ కెనాల్ చికిత్స, డెంటల్ ఇంప్లాంట్స్, ఫుల్ మౌత్, రిసిబిలిటేషన్, అలైనర్స్, స్మైల్ డిజైనింగ్, ఫ్లాబ్ సర్జరీ,ప్రొథటిక్ ఐస్, ఫింగర్స్ ఇయర్స్, మొదలగు చికిత్సలు చేయబడునున్నారు. అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన చికిత్సలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరంలోని ప్రముఖ డాక్టర్లు, కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యశాలను సందర్శించిన వైవియు వీసీ

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం, ఫైన్ ఆర్ట్స్ విభాగాధిపతి డాక్టర్ కె. మృత్యుంజయ రావు ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయంలో "జీవన సంప్రదాయాలు" మ్యూరల్ పెయింటింగ్ పై ఐదురోజుల కార్యశాలను రెండవ రోజు ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, పీజీ కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య ఎస్.రఘునాథ రెడ్డి సందర్శించారు. విద్యార్థులు గీస్తున్న చిత్రాలను పరిశీలించారు. విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ బ్లాక్ అంతర్గత గోడలపై గీస్తున్న చిత్రాలు అర్థవంతంగానూ, ఆకర్షణీయంగానూ, చూపరులను ఆలోచింపజేసేవిగా ఉండాలని చిత్రకారులకు సూచించారు. సంచాలకులు డాక్టర్ కే మృత్యుంజయరావు కార్యశాల గురించి వివరించారు. కార్యశాల రిసోర్స్ పర్సన్లు విజయవాడ, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఫైన్ ఆర్ట్స్) పి.సంతోష్ కుమార్, వైజాగ్కు చెందిన సమకాలీన కళాకారుడు కె.రవి ఆధ్వర్యంలో రెండోరోజు వర్క్ షాప్ కొనసాగింది.

ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-గాలివీడు: ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆర్.ఐ బాలాజీ హెచ్చరించారు.గురువారం మండల కేంద్రంలోని గాలివీడు గ్రామం బుట్టిగారిపల్లె నల్లగుట్టలో ఆక్రమిత ప్రభుత్వ భూములను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నంబర్ 1547-ఏ లో ఉన్న ప్రభుత్వ భూమిని స్థానికంగా వున్న రాళ్లుకొట్టే మేస్త్రీ తన వద్ద రాళ్లు కొట్టే కూలీలను బెదిరించి వారి పట్టాలను కొనుగోలు చెయ్యడంతో పాటు చుట్టుప్రక్కల వున్న ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లుగా స్థానికులు ఫిర్యాదు చెయ్యడంతో తాసీల్దార్ ఆదేశం మేరకు ఆర్.ఐ బాలాజీ ఆక్రమిత భూములను పరిశీలించారు. అనంతరం ఆక్రమణ నిర్మాణాలను పరిశీలించి త్వరలోనే వాటిని తొలగించి హెచ్చరిక బోర్డుల ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆక్రమణలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.ఆయన వెంట స్థానిక వీఆర్వో, వీఆర్ఏ లు వున్నారు.

చెవిటి ప్రభుత్వానికి ఉత్తరాల ద్వారా వినతి

అంగన్‌వాడీల వంటా వార్పు ద్వారా నిరసన- ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు పోరు ఆగదు

విశాలాంధ్ర -సుండుపల్లె : అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు పోరు ఆగదని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లీడర్లు హెచ్చరించారు. నిరవధిక సమ్మె 17 రోజులుగా నోర్లు పోయేలా మా డిమాండ్లను పరిష్కరించాలంటూ మొరపెట్టుకుంటున్న ఈ చెవిటి ప్రభుత్వానికి రాతపూర్వకంగా రాసి పంపే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు, వంట వార్పు కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోవడంతో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఏఐటీయూసీ సుండుపల్లి మండల అధ్యక్ష కార్య దర్శులు సుజాత సంధ్య అనురాధ తులసి దుర్గ రజని భారతి ఆధ్వర్యంలో అంగనవాడి వర్కర్లు 17వ రోజు అంగన్వాడి వర్కర్లు,హెల్పర్లు రోడ్లపైకి వచ్చి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్న ఈ ప్రభుత్వానికి చలనం లేదన్నారు.అంగన్వాడీలు అడుగుతున్న న్యాయమైన కోరికలపై ప్రభుత్వం దిగివచ్చి యూనియన్లతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.గత ఏడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న టిఏ,సెంటర్ల అద్దెలు,కూరగాయల బిల్లులు తదితర బిల్లులను వెంటనే చెల్లించడంతో పాటు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని,గ్రాట్యుటీ అమలు చేయాలని,రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలకు పెంచాలని,పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే అర్హతను బట్టి ఆయాలకు వర్కర్లుగా ప్రమోషన్ ఇవ్వాలని,10 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న వర్కర్లకు డిపార్ట్మెంటల్ పరంగా సూపర్ వైజర్లుగా పదోన్నతి కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా తమ ప్రభుత్వం అధికారంలోకి ఇచ్చిన వెంటనే అంగన్వాడి వర్కర్లకు తెలంగాణ ప్రభుత్వం కంటే వెయ్యి రూపాయలు అదనంగా జీతం పెంచుతామని చెప్పిన హామీ మేరకు జీతాలుపెంచాలన్నారు. అంతేగాక న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఒకవైపు అంగన్వాడి వర్కర్లు సమ్మె చేస్తుంటే వారి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం అలా చేయకుండా గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు ద్వారా దౌర్జన్యంగా అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టి చిన్నపిల్లల వస్తువులతో ఆటలాడుకోవడం చూస్తే అంగన్వాడి వర్కర్లను అవమానపరచడమే నని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడి వర్కర్లు కోరుతున్న న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లీడర్లు ,రామతులసమ్మ,విజయ, రేణుక, లోకేశ్వరి, అనురాధ, ఇందిరా, రమణకుమారి తదితర అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

తుది ఓటర్ల జాబితా దరఖాస్తుల పరిష్కార గడువు పొడిగింపు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : 127 ఎస్సీ అసెంబ్లీ రిజర్వుడు నియోజక వర్గం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-2024 ప్రక్రియలో భాగంగా వచ్చిన క్లైయిమ్లు, అభ్యంతరాల దరఖాస్తుల పరిష్కార గడువును కేంద్ర ఎన్నికల సంఘం(ఈసిఐ) పొడిగించిందని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వి.మల్లిఖార్జున రెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావే శంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మంగళవారంతో ఈ గడువు ముగిసింది, ఓటు నమోదు తొలగింపులు సవరణల కోసం భారీ సంఖ్యలో దరఖాస్తులు రావ డం వాటి పరిష్కారానికి సమయం చాలక పోవడంతో కేంద్ర ఎన్నికల సంఘం జనవరి 12 వరకు పొడిగించి న్నారు. జనవరి 5 న ప్రచురించాల్సిన తుది జాబితా ను 22 కు పొడిగించడం జరిగిం దన్నారు.ఈ అవకాశాన్ని వీఆర్ఓ లు బిఎల్ఓ లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తప్పులు లేని ఓటరు జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి తహశీల్దార్ బి రామ మోహన్, డిప్యూటీ తాసిల్దారు డి అమరేశ్వరి, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఏ సిద్దేశ్వరరావు వైసిపి నాయకులు పంజం సుకుమార్ రెడ్డి, జెడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, సిహెచ్ రమేష్ బాబు, పాలెం కోట చంద్రయ్య, బిజెపి నాయకులు వాక్చర్ల సుబ్బా రావు తదితర రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి నిరోధకుడు సీఎం జగన్

విశాలాంధ్ర -రాజంపేట: వైసీపీ అధినేత ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తన పాదయాత్రలో ఊరూరా తిరుగుతూ నెత్తిన ముద్దు లు పెడుతూ "నేను విన్నాను-నేను ఉన్నాను" అంటూ గాలి యాత్రలు చేసిన జగన్మో హన్ రెడ్డి, చేతకాని హామీలు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత 85% హామీలను అమలుపరచడంలో ఘోర వైఫల్యం చెందాడని తెలుగుదేశం పార్టీ రాజం పేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు రూ 1.14 లక్షల కోట్లు దారి మళ్లించారని ఆరోపించారు. విద్యుత్ చార్జీలు పెంచాలని హామీ ఇచ్చి నేడు గద్దెనెక్కి విద్యుత్ ఛార్జీలను అధికంగా పెంచిన ఘనత జగన్ రెడ్డి దేనని ఎద్దేవా చేశారు. అమ్మఒడి పథకంలో 2 వేలు తగ్గించి 13వేల రూపాయలకే కుదించారని, విదేశీ విద్య పేదలకు దూరమైందని జగన్ మోహన్ రాజు ఆరోపించారు. యువతకు ఉద్యోగాలు కల్పిస్తా మని, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని, డీఎస్సీనే గుర్తులేనట్లు,సిపిఎస్ రద్దు వంటి అనేక హామీలను నిరుద్యోగులు, ఉద్యోగ ఉపాధ్యాయు లతో పాటు ప్రజలకు ఇచ్చిన హామీలు నీటిలో మూటలు అయ్యాయని నమ్మించి నట్టేట ముంచిన నమ్మకద్రోహి జగన్మోహన్ రెడ్డేనని గుర్తు చేశారు.

అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర- చెన్నూరు: మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు గురువారం అంగన్వాడీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి ధర్నా చేశారు. న్యాయపరమైన అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే వేతనాన్ని 21 వేలుగా పెంచి వారి న్యాయపరమైన కోరికలను తీర్చాలని పేర్కొన్నారు. దాదాపు 18 రోజులుగా ధర్నాలు నిరసనలు చేస్తున్న ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదని అన్నారు. ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా, అధికారం వచ్చిన వెంటనే మాట తప్పుతున్నారని, మాట తప్పడం మడమ తిప్పడం జగన్మోహన్ రెడ్డి నైజమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కల్లూరి విజయభాస్కర్ రెడ్డి, ఇందిరెడ్డి శివారెడ్డి, మల్లికార్జునరెడ్డి, షబ్బీర్ హుస్సేన్, మన్నె మోహన్ రెడ్డి, ఆకుల చలపతి, మంజూర్, చెన్నయ్య, పద్మ, అంగన్వాడీలు పాల్గొన్నారు.

ఆర్థోపెడిక్ విభాగంలో ఉచిత మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర - కమలాపురం : భారతి సిమెంట్ పరిశ్రమ వారి సౌజన్యంతో స్థానిక ఆర్సిఎమ్ చర్చిలో మెడికల్ క్యాంపు విశిష్ట స్పందన లభించింది కడప నగరానికి చెందిన ఓ ప్రైవేటు వైద్యులు ఆధ్వర్యంలో ఆర్థోపెడిక్ విభాగంలో స్థానిక ప్రజలకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైద్యులు రోగులను పరీక్షించి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైవియు క్యాంటీన్‌ను తనిఖీ చేసిన వీసీ

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం క్యాంటీన్‌ను ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ గురువారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార పదార్థాలను పరిశీలించారు. భోజనం తింటున్న విద్యార్థులను ఆహార పదార్థాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రధానాచార్యులు ఎస్ రఘునాథరెడ్డి తో కలిసి ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్ అక్కడే భోజనం చేశారు. నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. అలానే టెండర్ లో సూచించిన ధరలకే క్యాంటీన్లో విక్రయాలు జరగాలని ఆదేశించారు. క్యాంటీన్లో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం నిత్యం ఉండాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలిపారు. ఉపకులపతి వెంట వైవియు ఇంజనీర్ రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.

ఉత్తమ పాలనే లక్ష్యం

కేతిమ్మాపురంలో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా ఉత్తమ పాలన అందించడమే లక్ష్యంగా ప్రజా సమస్యలపై స్పందిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలోని ముద్దనూరు మండలం కేతిమ్మాపురం గ్రామంలో గురువారం ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో కలియతిరుగుతూ గడపగడప వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన పలువురు కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు సెల్‌ఫోన్ ద్వారా తగు ఆదేశాలు ఇచ్చారు. ఎమ్మెల్యే రాకను పురస్కరించుకొని వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగత ఏర్పా ట్లు చేయడం గమనార్హం. పూలమాలలు, దుశ్శాలువలతో సత్కరించడం తో పాటు టపాకాయలు పేల్చి అపూర్వ స్వాగతం పలికారు. అడుగడుగునా తేనేటి విందులతో ఆతిథ్యం ఇచ్చారు. అలాగే పలువురు అల్పా హార ఏర్పా ట్లు చేశారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తేవడం ద్వారా వాటి పరిష్కా రానికి భాసటగా నిలవాలని ఎమ్మెల్యే సూచిం చారు. పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే అనారోగ్యంతో వున్న పలువురు వృద్ధులను పలుకరించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వారికి ప్రభుత్వ వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అంతకుముందు ఎమ్మెల్యే గ్రామంలో పలు అభివృద్ధి నిర్మాణాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మండల, గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-లింగాల: కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బిజెపి పులివెందుల అసెంబ్లీ కన్వీనరు తేరా మహేశ్వరరెడ్డి, ఎంపీటీసీ సురేంద్రనాథ్‌లు పేర్కొన్నారు. లింగాల మండల రామన్నూతల పల్లి, లింగాల గ్రామ పంచాయతీలలో గురువారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ నిరుపేదల కోసం కేంద్రం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. వీటిలో ప్రధానంగా ఉజ్వల్ గ్యాస్ యోజనా, జన్‌దన్ ఖాతాలు, ఆయుష్మాన్ భారత్, అలాగే పీఎమ్ కిసాన్ సమ్మాన్ యోజనా పథకం వంటి పథకాలను కేంద్రం అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో లింగాల, రామన్నూతలపల్లి సర్పంచులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర- గాలివీడు: కరోనా వ్యాప్తి దృష్ట్యా ప్రతీ ఒక్కరూ తప్పని సరిగా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని చిన్న పిల్లల వైద్యులు డా.మహేష్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నివాస పరిసర ప్రాంతాలలో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని, లేదంటే నీటిలో దోమలు వృద్ధి చెందే ప్రమాదం ఉందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నీటి ద్వారా వచ్చే వ్యాధులను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కరోనా ద్వారా శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు అధికంగా వచ్చే ప్రమాదం ఉన్నందున మాస్క్ తో పాటు కోవిడ్ నిబంధనలు పాటించడం ఉత్తమం అన్నారు. ఫంగల్ ఇన్ఫెక్షన్ల నివారణ కోసం కాచివడ బోసిన నీటినే తాగాలన్నారు. దోమలు దరిచేరకుండా దోమ నిరోధకా లు, దోమ తెరలు వాడాలని తెలిపారు, చిన్నపాటి జ్వరం వచ్చి నా ఆసుప్రతికి వెళ్లి వెద్యులను సంప్రదించాలని సూచించారు.

సెంట్రల్ బోలేవార్డు పనుల పరిశీలన

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో నిర్మాణ దశలో ఉన్న సెంట్రల్ బోలేవార్డు పనులను గురు వారం వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పనుల నాణ్యతను తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా పనులను వేగవంతం చేయాలని వారు సిబ్బందికి సూచించారు. యుజిడి విషయంలో కూడా మూతలు ఊడిపో కుండా చూసుకోవాలని తెలియజేశా రు. అనంతరం స్థానిక ధ్యాన్‌చంద్ క్రీడామైదానం లో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా కబడ్డీ, ఖోఖో పోటీలను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయికి చేరుకోవాలని కోరారు.

టిడిపి, జనసేనను ఆదరించండి

విశాలాంధ్ర -సుండుపల్లె : సుండుపల్లి మండల కేంద్రంలో టిడిపి జనసేన నాయకులు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం లో పాల్గొని టిడిపిని ఆదరించాలని టిడిపి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ (6) పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. మండల కేంద్రంలోని ఆనంద్ నగర్ తదితర ప్రాంతాల లో పర్యటించారు వారు మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన పార్టీలు అధికారంలోకి రాగానే రాష్ట్రంలో అభివృద్ధితో పాటు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు,రమణ, జనసేన వీర మహిళ రెడ్డి రాణి, జగిలి ఓబులేష్. పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ 139వ జాతీయ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు వై.విష్ణు ప్రీతమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి జకరయ్య, పీసీసీ ప్రధాన కార్యదర్శి సత్తార్, పీసీసీ కార్యదర్శి చీకటి చార్లెస్, కమలాపురం ఇన్‌చార్జి పొట్టిపాటి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు విష్ణుప్రీతమ్‌రెడ్డి మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ భారతదేశ చరిత్రలో ముఖ్యమైన రాజకీయ చరిత్రగా నిలిచిందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో కీలకపాత్ర పోషించిందని తదనంతరం దేశ అభివృద్ధికి ఎంతో కష్టపడిందన్నారు. డిసెంబర్ 28, 1885న స్థాపించబడిన పార్టీ ప్రజాస్వామ్య ప్రయాణానికి మూలస్థంభంగా నిలిచిందన్నారు. పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండిజకరయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి ముందు తరువాత కాంగ్రెస్ పార్టీ దేశానికి ఎనలేని సేవ చేసిందని నెహ్రూ, ఇందిరమ్మ, రాహుల్‌గాంధీ దేశ అభివృద్ధికి ఎంతో త్యాగం చేసిన కుటుంబమని అభివర్ణించారు. పేద దళిత బడుగు బలహీనవర్గాలకు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. భారతదేశం ఈరోజు సర్వతోముఖాభివృద్ధి చెందిందంటే దానికి కాంగ్రెస్ పార్టీ కారణమన్నారు. ఎన్నో సంస్థలను జాతీయీకరణం చేసి దేశం సస్యశ్యామలంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ఇప్పుడు అందుతున్న సాగునీరు, తాగునీటి ప్రాజెక్టులను ఒకప్పుడే కాంగ్రెస్ పార్టీ పూర్తి చేసి భావితరాలకు అందించిం దన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల రోజురోజుకు అభివృద్ధి చెందుతుందని రాజశేఖర్‌రెడ్డి కూతురు షర్మిలమ్మ పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామని ఆమెతో మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఆమె సేవలు పార్టీకి అవసరమని పార్టీ ఎదుగుదల మాత్రం ఎవరు వచ్చినా రాకపోయినా ముందుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోపూరు వెంకట రమణా రెడ్డి, బీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోపూరి శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షులు కోటపాటి లక్ష్మయ్య, సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మధు రెడ్డి, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, ఓబీసీ జిల్లా అధ్యక్షులు కుల్లాయప్ప, అబ్దుల్ ఖాదర్, విద్యార్థి సంఘం జిల్లా నాయకులు మామిళ్ళ బాబు, శ్యామల దేవి, గౌరీ, సుబ్బారెడ్డి, వేణుగోపాల్, సూర్యం, నాగరాణి, పాలగిరి శివ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని, బి.మఠం ఎంపీపీ వీరనారాయణ రెడ్డిలను కలిసి రాజమహేంద్రవరంలో జరిగే రెండవ ప్రపంచ తెలుగు మహాసభలకు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఈ సందర్భంగా మహాకవులను దర్శించుకోవడం, వారు రాసిన పుస్తకాలను మననం చేసుకోవడం, వారి ఉపన్యాసాలను వినడం, రచయితలను, కవులను గొప్పవారిని స్మరించుకోవడం ఒక గొప్ప అదృష్టం అన్నారు. విధ్యార్థులు, యువకులు ఈ కార్యక్రమానికి హాజరై జ్ఞానాన్ని, తెలుగుబాష గొప్పదనాన్ని, సంస్కృతిని తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం విజయానికి తనవంతు సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర సారస్వత పరిషత్ కడప జిల్లా ముఖ్య సంచాలకులు శ్రీబొల్లు రామ్మోహన్, కార్యవర్గ సభ్యులు అశోక్‌కుమార్‌లు పాల్గొన్నారు.

రిలాక్స్ కేఫ్ ఫంక్షన్ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని స్థానిక వీరభద్రాపురంలో ప్రైవేటు రిలాక్స్ కేఫ్ ఫంక్షన్ హాల్‌ను శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. బ్రహ్మంగారి మఠం మండల కేంద్ర పరిధిలోనే ప్రజలకు రుచికరమైన, తృప్తికరమైన మంచి ప్రదేశంలో ప్రొఫెసర్ తిప్పన నాగార్జున నాయుడు వ్యాపారం చక్కగా జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, వైకాపా నాయకులు పాలరామిరెడ్డి, బివిస్ నారాయణరెడ్డి, రమణారెడ్డి, పసుపులేటి రామయ్య, జోగయ్య, దస్తగిరి నాయుడు, మాధవనాయుడు, గురువయ్య పాల్గొన్నారు.

ఆర్టీసి ఉద్యోగులు బకాయిలు చెల్లించకపోతే ఉద్యమమే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆర్టీసి ఉద్యోగులు బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోతే ఉద్యమమే శరణ్యం అని, విలీనంకు ముందున్న విద్యార్హతల ప్రకారం త్వరలో పదోన్నతులు ఇచ్చేందుకు ఎండీ హామీ ఇచ్చారని ఏపిపిటిడి (ఆర్టీసి) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి నరసయ్యలు తెలిపారు. గురువారం పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన కడప జిల్లా మరియు నాన్ ఆపరేషన్ రీజియన్ కార్యకర్త సమావేశంలో వారు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసి ఉద్యోగులు 2020 నుండి ప్రభుత్వంలో విలీనం అయినప్పటి నుండి ప్రభుత్వం చెల్లించాల్సిన లీవ్‌ఎన్ క్యాష్‌మెంట్ డబ్బులతో పాటు పెండింగ్‌లో ఉన్న డి.ఏ బకాయిలు, విలీనం అనంతరం చనిపోయిన, రిటైర్డ్ అయిన, మెడికల్ అన్ ఫిట్ మరియు వి.ఆర్.ఎస్ పెట్టుకున్న వారందరికి ఈ సంవత్సరం సెప్టెంబర్‌లోపే చెల్లింపులు చేస్తామని, ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికి నేటి వరకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో ఆర్టీసి ఉద్యోగులు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారని, ఈ అసంతృప్తి పెరిగి ఉద్యమరూపం కాకముందే వచ్చే సంక్రాంతికి కానుకగా ప్రభుత్వం ఆర్టీసి ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధపడక తప్పదని హెచ్చరించారు. విలీనానికి ముందు ఆర్టీసి ఉద్యోగులకు 2017 నుండి 2020వరకు చెల్లించాల్సిన మూడు సంవత్సరాలు లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ బకాయిలు ఆర్టీసి ఆర్థిక పరిస్థితి బాగాలేని కారణంగా చెల్లించలేమని మేనేజ్‌మెంట్ చేతులెత్తేసింది. కనీసం 2017 పిఆర్‌సికి సంబంధించిన అరియర్స్‌తో పాటు విలీనం సాకుగా చూపి అర్ధాంతరంగా నిలిపివేసిన ఎస్ఆర్‌బిఎస్ మరియు ఎస్‌బిటి ట్రస్టులతో పొదుపు చేసుకున్న సిబ్బంది బకాయిలు కూడ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఇయూ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరి వి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.నాగరాజు, కడప జోనల్ అధ్యక్షులు కెకె కుమార్, జోనల్ కార్యదర్శి యన్.రాజశేఖర్, కడప జిల్లా ఇయూ అధ్యక్షులు బోసుబాబు, జిల్లా కార్యదర్శి రామ్మూర్తి, కడప నాన్ ఆపరేషన్ రీజనల్ కార్యదర్శి యస్.అంకిరెడ్డితో పాటు నాయకులు, అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

నిత్యావసర రవాణా సంస్థగా ఆటో రంగం

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్ :రవాణా రంగంలో రైతుకు, రైతు కూలీకి రైతులు పండించే పంటను మార్కెట్టుకు తరలించడానికిప్రధాన పాత్ర పోషించేది అటో రంగం. విద్యార్థులను విద్యాలయాలకు సకాలంలో తరలించడంలో ప్రధాన పాత్ర పోషించేది అటో రంగం. అత్యవసర పరిస్థితులలో ఆసుపత్రికి సకాలంలో పేషెంట్లను తరలించిన ఆటో రంగం కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజలకుసేవలందించిన ఆటో రంగం. పొరుగు రాష్ట్రాలలో ఆర్టీసిలో ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారాఆటో కార్మిక వ్యవస్థ కుప్ప కూలింది. మన ఆంధ్ర రాష్ట్రంలో సుమారు 5 లక్షల ఆటో కార్మికుల కుటుం బాల జీవనోపాధి కోల్పోయి రోడ్డు పాలౌవుతారు. కావున అటో వ్యవస్థను దృష్టిలో వుంచుకొని రాజకీయ మేదావులు, నాయ కులు తగిన నిర్ణయాలు తీసుకంటారని అశీస్తున్నాం.ఒకవేళ ఆటో రంగం నష్టపోయే విధంగా నిర్ణయాలు తీసుకున్న యెడలఆ రాజకీయ పార్టీని మేము ముకుమ్మడిగా వ్యతిరేకిస్తా మని ప్రెసిడెంట్ శ్రీరాములు అన్నారు.

గ్యాస్ వినియోగదారులు ఈ కేవైసీ తప్పనిసరి

విశాలాంధ్ర-రామసముద్రం:గ్యాస్ వినియోగదారులు ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని రామసముద్రం సుబ్రహ్మణ్యేశ్వరహెచ్ పీ గ్యాస్ డీలర్ గబ్బూరిమధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ వినియోగదారులు ఈ కేవైసీ చేసుకోవాలని సూచించినట్లు చెప్పారు. మండలంలో పదివేల మంది గ్యాస్ వినియోగదారులు ఉండగా ఇప్పటివరకు 600 మంది మాత్రమే ఈ కేవైసీ చేసుకున్నట్లు చెప్పారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేసుకోవాలని కోరారు.

జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీలకు శ్రీ వేద విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-మదనపల్లి జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీలలో శ్రీ వేద విద్యార్థులు ఎంపికైనట్లు చైర్మన్ రామ్మోహన్ రెడ్డి కరస్పాండెంట్ లక్ష్మీనారాయణ రెడ్డి ప్రిన్సిపల్ ఉపేంద్ర రెడ్డి తెలిపారు. నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్ మీట్ కం సెలక్షన్స్ జరిగింది ఇందులో శ్రీ వేద విద్యార్థులు బి ప్రశాంత్ 9వ తరగతి బి అబ్దుల్ మనన్ 9వ తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి అండర్ 14 కేటగిరి లో ప్రశాంత్ 60 మీటర్ల పరుగు పందెంలో ప్రథమస్థానంలో నిలిచాడు. లాంగ్ జంప్‌లో ద్వితీయ స్థానంలో నిలిచాడు. అలాగే షాట్ పుట్ ప్రథమ స్థానం నిలిచాడు అండర్ 16 కేటగిరీలో 600 మీటర్ల పరుగు పందెంలో అబ్దుల్ మనం ద్వితీయ స్థానం కనబరిచి పై జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గుజరాత్ లో జరిగే పోటీలకు పాల్గొంటున్నారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-పీలేరు: కాంగ్రెస్ పార్టీ స్థాపించి 139 సంవత్సరాలు అయిన సందర్భంగా పీలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుబ్బా శ్రీకాంత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణ సంచా కాల్చి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. స్వాతంత్రం వచ్చిన అనంతరం కూడా భారతదేశ నిర్మాణంలో అనేక విప్లమాత్మక మార్పులు తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని తెలిపారు. ఉపాధి హామీ ఉపాధి హామీ పథకం ఆర్టిఐ చట్టాలు, ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేక సబ్ ప్లాన్ నిధులు ఆంధ్రప్రదేశ్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, ఫీజు రీయింబర్స్మెంట్, రాజీవ్ యువకిరణాలు, ఒక్క రూపాయికే కిలో బియ్యం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా కావాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలియజేశారు. దేశంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ధైర్యంగా బతకాలి అంటే అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి ప్రధాన కార్యదర్శి రామచంద్ర, ఎన్.ఎస్.యూ.ఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సంపత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి యూసుఫ్, కలికిరి మండల అధ్యక్షులు రహంతుల్లా,కాంగ్రెస్ సీనియర్ నాయకులు లాయర్ చాంద్ బాషా,రిటైర్ తహసీల్దార్ బస వయ్య, జనార్ధన్,ఎర్రయ్య,రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో పన్నుల భారం : టీడీపీ నేత కిషోర్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు:ప్రజల్లోకివెల్లి ప్రజాబలంతో గెలిచే ధైర్యంలేక దొంగ ఓట్లు సృష్టించి అక్రమాలకు పాల్పడి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్న జగన్ రెడ్డి జిమ్మిక్కులు ఇక చెల్లవనితెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మండి పడ్డారు.ఆయన పీలేరు పట్టణంలో పాత బస్టాండ్, నెహ్రూ బజార్,బ్రాహ్మణ వీధి పలు చోట్ల బాబు షూరిటీ- భవిషత్తుగ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని 2024 ఎన్నికల్లో టీడీపీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలోని సంక్షేమ పదకాలు ప్రజలకు వివరించారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పరిపాలనలో ఆర్టీసీ, విద్యుత్ చార్జీలు, నిత్యావసరాలు,ఇంటి పన్ను,చెత్త పన్నుల భారం ప్రజలపైమోపి వ్యవస్థలను సర్వ నాశనం చేసి మరోసారి తప్పుడు మార్గంలో అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్న జగన్ రెడ్డి ఆటలు ఇక సాగవని,జగన్ రెడ్డి పాలనంతా ప్రజల్ని దోచుకోవడం,తాడేపల్లిలో దాచుకోవడమేనని అన్నారు. పీలేరు పట్టణంలో కిషోర్ కుమార్ రెడ్డి రాకతో బాబు షూరిటీ-భవిషత్తు గ్యారంటీ ప్రచారం

జోరందుకుంది. పలువీధుల్లో అయనకు ప్రజలు కార్యకర్తలు, మహిళలు ఘనస్వాగతం పలికారు. టీడీపీ,జనసేన నాయకులు,మహిళా సంఘాలు పాల్గొని పట్టణంలో నినాదాలతో హెూరెత్తించారు. ఆయనతోపాటు పీలేరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బెజవాడ దినేష్ కార్యకర్తలతో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో కిషోర్ కుమార్ రెడ్డితో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు,జనసేన నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు పెద్దఎత్తునపాల్గొన్నారు.

కిషోర్‌ను సన్మానించిన ఇస్మాయిల్

విశాలాంధ్ర-పీలేరు: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గఅభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్,సదుం రోడ్డు, బ్రాహ్మణ వీదుల్లో బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం చేపట్టారు.ఆ క్రమంలోనే కిషోర్ కుమార్ రెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త షేక్ ఇస్మాయిల్ ఇంటికి వెళ్లడంతో ఆయనకు ఆహ్వానించి షాలువాతో సత్కరించారు.అనంతరం కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఇస్మాయిల్ అండ్ బ్రదర్స్ సేవలు మరువలేనివని ఆయన అన్నారు. ఆయనతోపాటు మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర బిసి కార్యదర్శి పురం రామ్మూర్తి, తదితరులను సన్మానించారు.

ఎమ్మెల్యే పర్యటనలో హబీబ్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు ఎమ్మెల్యే చింతల రామ చంద్రా రెడ్డి పర్యటనలో పంచాయతీ రాజ్ అధ్యక్షులు, జిల్లా అభివృద్ధి మండలి సభ్యులు హబీబ్ బాషా పాల్గొన్నారు.ఈ సందర్భంగా హబీబ్ బాషా మాట్లాడుతు రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలుపే లక్షంగా, సీఎం జగన్మోహనరెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, పీలేరు అభివృద్ధి,పీలేరు ప్రజలకు గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటా తిరిగి ప్రజలను చైతన్యం చేస్తున్నామని పేర్కొన్నారు.

ఎంపీ గానే పోటీ చేస్తా :మిథున్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో పీలేరు నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని జరుగుతున్న ప్రచారంపై ఆయన స్పందించారు. తాను ఎమ్మెల్యేగా పోటీ చేయడం లేదని ఎంపీ అభ్యర్థి గాని బరిలో దిగుతానని స్పష్టం చేశారు. పుంగనూరు నుంచి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరోసారి పోటీ చేస్తారని స్పష్టం చేశారు.

కుష్టువ్యాధి నిర్ధారణకు సహకరించండి- రమేష్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: కుష్టు వ్యాధిపై భయాలను విడ నాడి వ్యాధి నిర్ధారణ, నిర్మూలనకు అందరూ సహ కరించాలని డాక్టర్ రమేష్ రెడ్డి పల్లె ప్రజలను కోరారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తలుపుల పరిధిలోని జాండ్ల గ్రామంలో స్పర్శ లేని మచ్చలు - కుష్టు వ్యాధి కావచ్చు అంశంపై, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. మైకోబ్యాక్టీరియా లెప్రే అనే క్రిమి వల్ల వచ్చే కుష్టు వ్యాధిఇతర అంటు వ్యాధుల వలే ఒక సామాన్య అంటువ్యాధి అని, నిర్ధారణ అయినా కుష్టు వ్యాధి, చికిత్స సక్రమంగా తీసు కుం టే ఏ దశలో ఉన్న పూర్తిగా నయమవు తుంద న్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, యం పి హెచ్ ఇఓ,శ్రీను,ఏ.యన్.యం పాము న్నిసా, డిఇఓ నాగసుధ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలో ఏపీ అగ్రస్థానం :ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-పీలేరు:సీఎం జగన్ పాలనలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానం ఉందని,పేద ప్రజల పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలోనే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందని, స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ రెడ్డిలు తెలిపారు. గడపగడప కార్యక్రమంలో భాగంగా పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ రెడ్డి, యువ నాయకులు జీవి రాకేశ్ రెడ్డి లు పీలేరులోని మూడవ సచివాలయంలోని పరిధిలో పర్యటించి గడపగడపకు తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి పథకాలను వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్ర ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అత్యంత కీలకమైన పథకాలను పేద ప్రజలకు మధ్యవర్తిత్వం లేకుండా అవినీతి లేకుండా అర్హత ప్రామాణికం చేసి ప్రతి ఒక్క లబ్దిదారునికి తమ సొంత ఖాతాలో జమ అయ్యేటట్లు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని, పక్క రాష్ట్రాలలో రాష్ట్రానికి ఒక సచివాలయం ఉంటే మన ప్రభుత్వం మన జగన్ మోహన్ రెడ్డి గ్రామానికి ఒక సచివాలయం ఏర్పాటు చేసి పేద ప్రజల సౌకర్యం కోసం భవనాలు కట్టించి అందులో

గ్రామానికి ఒక సచివాలయంలో అధికారులను ఏర్పాటు చేసి ఇంటిముంగటే సమస్యలు పరిష్కరించాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దీనిని ప్రజలు గమనించాలని కోరారు. అనూహ్యంగా ఈరోజు జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ కార్డు విలువను 10 లక్షల నుండి 25 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అవలంబించేదానికి అనుకూలంగా ఆధునిక పద్ధతులతో పాఠశాలలను రూపుదిద్దిన ఘనత జగన్మోహన్ రెడ్డి నని తెలిపారు. మన ప్రభుత్వాన్ని వైఎస్ఆర్సిపి పార్టీని మరొకసారి దీవించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు, పంచాయతీ రాజ్ అధ్యక్షులు, జిల్లా అభిరుద్ది సలహా మండలి సభ్యులు హబీబ్ బాషా అధికారులు అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

మిట్స్ విద్యార్థులకు ఫోటోగ్రఫీపై నైపుణ్యత

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి ఫిలిం మేకర్స్ క్లబ్ విద్యార్థులకు సినీ క్రాఫ్ట్ పై పోటీలను నిర్వహించినారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఫోటోగ్రఫీ, రీల్స్, స్క్రిప్ట్ రైటింగ్ మరియు యాక్టింగ్ పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తీసిన ఫోటోలను, రీల్స్, షార్ట్ ఫిలిమ్స్‌ను ఇందులో ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ కళాశాలలోని ఫిలిం మేకర్స్ క్లబ్ వారు విద్యార్థులలో ఫోటోగ్రఫీ, వీడియో లపై గల నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇది ఒక మంచి అవకాశం అని, ఇది కల్పించిన క్లబ్ వారిని అభినందనలు తెలియజేసారు. ఎన్నో అందమైన అంశాలను మనం కెమెరా లో బంధించడానికి ఒక మంచి అవకాశమే ఫోటోగ్రఫీ అని అన్నారు. వీడియో ద్వారా, ఫోటో కెమెరా ద్వారా మనకు ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో విషయాలను మన ముందుకు తీసుకురాగలుగుతున్నాం అంటే టెక్నాలజీ ఎంతో అభివృద్ధి చెందిందో చెప్పగలం. సోషల్ మీడియా లైన ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, యూట్యూబ్‌ల ద్వారా ఎంతో మంది ప్రపంచాన్ని మన ముందుకు తీసుకురాగలుగు తున్నారు అని అన్నారు. ఈ పోటీలలో ప్రతిభ కనపరిచి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలను ప్రిన్సిపాల్ అందజేశారు కార్యక్రమం లో కళాశాల సాక్ కో-ఆర్డినేటర్ డాక్టర్. సమీనా, ఫిలిం మేకర్స్ క్లబ్ కోఆర్డినేటర్ రియాజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తాం

విశాలాంధ్ర-రామసముద్రం :కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని ఆ పార్టీ మదనపల్లి నియోజకవర్గం కన్వీనర్ లీల శ్రీనివాస్ సీనియర్ నాయకులు సింగం రామకృష్ణారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక చెక్పోస్ట్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు సందర్భంగా మీరు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తిరిగి కేంద్రంలో అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా ఇస్తుందని చెప్పారు కార్యకర్తలు సమిష్టిగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీని అధికారులకు తీసుకొస్తే కర్ణాటక తెలంగాణ రాష్ట్రాలలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేస్తామని తెలిపారు. 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు అందరూ కష్టపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఖాదర్బాషా, నియోజకవర్గం కిసాన్ మజ్దూర్ అధ్యక్షుడు గంగిరెడ్డి శ్రీదేవి ఈశ్వర్ ఎస్ఎండి గౌస్ నాజీర్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

రెడ్డెమ్మ కొండ నూతన చైర్మన్ నరసింహారెడ్డి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-గుర్రంకొండ :మండలం చెర్లోపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న రెడ్డమ్మ దేవత దేవస్థాన నూతన ఆలయ పాలకమండలిచే దేవాదాయశాఖ తనిఖీదారు రవి కిరణ్ కుమార్ రెడ్డి మదనపల్లి పదవీ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం పాలకమండలి సభ్యులు సమావేశం నిర్వ హించారు. నంసింహారెడ్డి నూతన చైర్మన్‌గా ఎన్నుకోవడం పాలకమండలి సభ్యులుగా బి. రూపిలమ్మ, భాగ్యమ్మ, కె. సరస్వతమ్మ, టి. శాంతమ్మ, ఎన్. మధుసూదన్, ఎం.వెంక టేష్, ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రంకొండ మండల ఆర్బికే చైర్మన్ జయ చంద్రారెడ్డి, వాల్మీకిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రవి నాయక్, గుర్రంకొండ సర్పంచ్ జమీర్ అలీ, మండల వైసీపీ కన్వీ నర్ ముక్తియార్ అలీ ఖాన్, ఆలయ అర్చకులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారని మంజుల తెలియజేశారు.

కాంగ్రెస్ జెండాను ఎగురవేసిన డీసీసీ అధ్యక్షుడు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: భారతజాతి దాస్య శృంగాలాలను దించి స్వతంత్ర భారత వానికి దిశ దశలను విదేశించిన కాంగ్రెస్ పార్టీ అని అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ అన్నారు. డిసెంబర్ 28 కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు పార్టీ శ్రేణులతో కలిసి ఆయన జెండా ఎగురవేసి సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రాత్మకమైన నిరుద్యోగ సమస్య, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, ధరల పెరుగుదల, దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలు పతనం కారణంగా దేశం మొత్తం బాధలో వుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బడుగు బలహీన వర్గాల పైన దాడులు పెరిగిపోయాయని, సామాన్య వ్యక్తి బ్రతకాలంటేనే భయాందోళనకు గురవుతున్నారని ఆయన అన్నారు. ఇండియా ఆర్థిక వ్యవస్థ ప్రమాదం అంచుల్లో ఉందని. దేశం హిందూ మహాసముద్రంలో మునిగిపోక ముందే ప్రజలు దేశాన్ని రక్షించుకొని దేశ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించి దేశాన్నిపాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షుడు రఫీ, డిసిసి ఆర్గనైజేషన్ సెక్రెటరీ అమీర్ బాషా, జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు దర్బార్ భాష, ఆఫ్రిన్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు చెన్నకృష్ణ, జిల్లా సెక్రెటరీ బషీర్ అహ్మద్, జనరల్ సెక్రెటరీ చాన్ భాషా, మండల అధ్యక్షులు రమణ, కాంగ్రెస్ మహిళా విభాగం రమణమ్మ, నాగలత, విజయ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-రాయచోటి: ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అపాస్) దైనందిన , కాలమానిని డీఈవో పురుషోత్తం గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖ అధికారి మాట్లాడుతూ అపాస్ క్యాలెండర్, డైరీ చాలా బాగున్నాయని, దేశభక్తి ప్రభోదాత్మకం గా వున్నాయని , దైనందినిలోని జీ వో లు ఉపాధ్యాయులకు ఉపయోగపడే విధంగా వున్నాయని కొనియాడారు. అనంతరం అపాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వర్ రావు, జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ రాబోవు నూతన సంవత్సరం లో ఉపాధ్యాయుల సమస్యల కోసం అపాస్ నిరంతరం పోరాడుతుందని అన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలైన జాతీయ, రాష్ట్ర స్థాయిలో సమాన స్థాయి వేతనాలు, సమాన హక్కులు సాధించేందుకోసం పోరాడుతుందని ఉపాధ్యాయులలో దేశ భక్తి భావాలను పెంపొందించేందుకు పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మధుమతి, జిల్లా కార్యదర్శులు శ్రీనివాసులు, బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయ రెడ్డి, కవిత, జిల్లా మహిళా కన్వీనర్ సుశీల, జిల్లా కార్యాలయ ప్రముఖ రెడ్డి ప్రసాద్, లక్కిరెడ్డిపల్లి మండలాధ్యక్షులు రాజు , వీరబల్లి మండల బాధ్యులు మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ పెన్షన్ కానుకను..

పండుగ వాతావరణంలో నిర్వహించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, పేర్కొన్నారు. గురువారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, తదితర పథకాల అమలుపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్లోని విసి హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, అధికారులతో మాట్లాడుతూ... జిల్లాలో వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా పథకాలను పండుగ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా పథకాలకు సంబంధించి ఒక షెడ్యూల్ రూపొందించుకొని ముందు కు వెళ్లాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న ఈ పథకాలకు ఆయా నియోజక వర్గాలలోని ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకొని షెడ్యూల్ ప్రకారం వెళ్లాలన్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో అధికారులు ప్రజాప్రతి నిధులు ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఒక ఉత్సవం లాగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జనవరి ఒకటో తేదీ నుంచి 8వ తేదీ వరకు వైఎస్సార్ పెన్షన్ కానుక కింద కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జనవరి 23వ తేదీన వైఎస్సార్ ఆసరా కార్యక్రమం, ఫిబ్రవరి 5వ తేదీన వైఎస్సార్ చేయూత పథకం ప్రారంభించడం జరుగుతుందని, చేయూత కింద 5 నుంచి 14వ తేదీ వరకు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ పథకాలకు సంబంధించి గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి వారిని భాగస్వాములు చేయాలన్నారు. కార్యక్రమాన్ని సంబంధిత అధికారులందరూ సీరియస్ గా తీసుకొని ముందస్తు పకడ్బందీ ఏర్పాట్లు చేసుకుని విజయవంతం చేయాలన్నారు.

భూ సేకరణను వేగవంతం చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పేదలకు భూ పంపిణీ చేసేందుకు భూసేకరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ తహసిల్దార్లకు సూచించారు. గురువారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, భూ సేకరణ కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ... జిల్లాలోని పేదలందరికీ అసైన్మెంట్ భూములు పంపిణీ చేసేందుకు జనవరి 3వ తేదీ లోపల భూసేకరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. వాగులు, వంకలు, కొండలు, గుట్టలు, కాకుండా వ్యవసాయానికి ఉపయోగపడే భూములు గుర్తించాలని తహసిల్దార్లకు సూచించారు. భూసేకరణ కార్యక్రమానికి సంబంధించి ఆయా డివిజన్ల ఆర్డీవోలు ఎప్పటికప్పుడు తహసిల్దార్లకు సూచనలు జారీ చేయాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల సర్వేయర్ల సహకారంతో వ్యవసాయ యోగ్యమైన భూముల ను గుర్తించాలన్నారు. ఇందుకు సంబంధించి ఫారెస్ట్ అధికారులు సిబ్బంది ప్రభుత్వ నియమ నిబంధన మేరకు తహసిల్దార్లకు సహకరించాలన్నారు. జనవరి 3వ తేదీ లోపల సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి అసైన్మెంట్ భూములు గుర్తించి నివేదిక తమకు పంపాలన్నారు. భూ సేకరణ కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయరాదని తహసిల్దార్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి, రాజంపేట, ఆర్డీవోలు రంగస్వామి, రామకృష్ణారెడ్డి, తహసిల్దార్ లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార లోపంతోనే క్షయ వ్యాధి విస్తరణ

విశాలాంధ్ర-రాయచోటి: పౌష్టికాహార లోపం వలనే క్షయ వ్యాధి విస్తరణ జరుగుతుందని అదనపు జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ శైలజ పేర్కొన్నారు. ప్రధానమంత్రి టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా పవర్ గ్రిడ్ వారి సౌజన్యంతో గురువారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి క్షయ నివారణ విభాగం వారు క్షయ వ్యాధి గ్రస్తులకు వివిధ రకాల పౌష్టికహారాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ శైలజ మాట్లాడుతూ పౌష్టికహర లోపం వలన ఎక్కువగా క్షయ వ్యాధి ఎక్కువగా విస్తరిస్తుందని, కావున క్షయ వ్యాధి గ్రస్తులు, పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడం ద్వారా క్షయ వ్యాధిని నియంత్రణ చేయవచ్చని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆర్.ఎం.ఓ, డాక్టర్ బందారు కిరణ్ కుమార్, మాట్లాడు తూ, క్షయ వ్యాధి నివారణలో ఎంతో నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉందని, కాబట్టి ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలియజేసారు. అలాగే వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ క్షయ వ్యాధి ఒకరినుండి మరొకరికి గాలి తుంపర్ల ద్వారా వ్యాపించే అంటు వ్యాధి అని, నోటికి మాస్క్ లు ధరించడం, సకాలంలో మందులు వాడడం, సకాలంలో లో పరీక్షలు చేయించు కోవడం, మరియు పౌష్టికహారాన్ని తీసుకోవడం ద్వారా, ఎం డి అర్(మొండి క్షయ వ్యాధి) రాకుండా నివారించవచ్చునని. ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా, పవర్ గ్రిడ్ వారు పౌష్టికహారాన్ని ఇవ్వడం సంతోషాదాయకం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాయచోటి టీబీ విభాగం సూపర్ వైజర్, నాగేశ్వర, గంగన్న, పాల్గొన్నారు.

ఒంటిమిట్టలో దోపిడీ దొంగల బీభత్సం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్టలో పోలీస్ స్టేషన్కు వంద మీటర్ల దూరంలో ఇటు రామాలయానికి ఒక 100 మీటర్ల దూరంలో గురువారం తెల్లవారుజామున హైవే రోడ్డుకు పక్కన జిల్లా పరిషత్ హై స్కూలుకు ఎదురుగా ఉన్న మూడు దుకాణాలలో దోపిడీ జరిగింది. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగినది. ఒకటి టీవీ రిపేర్ అంగడి మరొకటి జిరాక్స్ సెంటర్ ఫోటో స్టూడియో మరొక అంగడి మనీ ట్రాన్స్ఫర్ హార్డ్వేర్ ఎలక్ట్రికల్ దుకాణంలో జరిగినది. పోలీసులకు ప్రియా తెలియదుగా సిఐ వచ్చి పర్యవేక్షించి క్లూస్ టీంను పిలిపిస్తామన్నారు. మిగతా వివరాలు త్వరలో తెలుస్తాయి. ఎవరి దొంగలు ఎవరు చేశారు. అనే దానిమీద ఎంక్వయిరీ చేస్తారు. గత ఆరు మాసాల నుండి ఒంటిమిట్ట గ్రామంలో వరుసగా దోపిడీలు జరుగుతున్నాయి దీని మీద ఎటువంటి చర్యలు తీసుకోలేదని చాలామంది దుకాణదారులు చెబుతున్నారు. ఈ విషయమై స్థానిక సీఐ పురుషోత్తమరాజును వివరణ అడుగగా ఈ దొంగతనాలపై క్లూస్ టీమ్ను పిలిపించి పర్యవేక్షణ చేయించి దొంగలను పట్టుకుంటామని తెలిపారు. అలాగే నైట్ బీట్ను పటిష్టం చేస్తామని ఆయన తెలిపారు. రాత్రి నిర్వహించిన బీట్ సిబ్బందిని సీఐ పిలిపించి ఇలాంటి పొరపాట్లు తిరిగి జరిగే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ యాదవ్, కానిస్టేబుల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అమీర్బాబు పరామర్శ

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: స్థానిక మురళిమాధవ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మేకల వెంకటేష్ యాదవ్ తల్లిని కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ వి ఎస్ అమీర్ బాబు పరామర్శించారు. అలంకనపల్లె లక్ష్మీ రెడ్డి, 15 వ డివిజన్ ఇంచార్జ్ కొండ సుబ్బయ్య, కోవెలకుంట్ల శ్రీనివాసులు , ఇమ్రాన్, 39 వ డివిజన్ సీనియర్ నాయకులు ఇలియాస్, గౌస్ పీరు, మహిళా నాయకురాలు దేవి అమీర్బాబు వెంట ఉన్నారు.

ప్రజా వ్యతిరేక పాలనచేస్తున్న సీఎం

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్రంలో ముఖ్య మంత్రి ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్నారని జమ్మల మడుగు టీడీపీ ఇంచార్జి భూపేష్ రెడ్డి ఆరోపిం చారు. గురువారం సాయంత్రం మండలం లోని పొన్నం పల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా వివిధ పార్టీలకు చెందిన 15 కుటుంబాలు భూపేష్ సమక్షంలో టీడీపీ లో చేరారు. అనంతరం భూపేష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం అయిందని అందుకే అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ ఉద్యగులు, పారిశుద్ధ కార్మికులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి కొండయ్య యాదవ్, మండల క్లస్టర్ ఇంచార్జి నెమలి రాజారెడ్డి,పాపిరెడ్డి, దోడియం రవీంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ పెద్ద మునిరెడ్డి, నక్కోనిపల్లె మహేశ్వర రెడ్డి, రెగడిపల్లె వెంకట నారాయణ రెడ్డి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు అండగా జనసేన: మలిశెట్టి

విశాలాంధ్ర - రాజంపేట: పారిశుద్ధ్య కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని జనసేన పార్టీ నాయకులు మలిశెట్టి వెంకట రమణ అన్నారు. గురువారం రాజంపేట మున్సిపల్ కార్మికుల సమ్మె దీక్షకు రాజంపేట జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మలిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల న్యాయబద్ధమైన జీతం పెంచడం వారి ఉద్యోగాన్ని పర్మినెంట్ చేయడం ప్రభుత్వం బాధ్యత అని తెలియజేశారు. అదేవిధంగా సుప్రీంకోర్టు ఆదేశాలను తూచా తప్పక ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య జనసేన నాయకులు పోలిశెట్టి శ్రీనివాసులు, చౌడయ్య, కొత్తూరు వీరయ్య ఆచారి, కత్తి సుబ్బరాయుడు, గోవర్ధన్, జనసేన వీర మహిళలు రజిత, శిరీష, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకున్న కుటుంబసభ్యులు బీమా ఇవ్వాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : దేశంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం రైతులు మరియు కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవటంలో మూడవస్థానం ఉందని కడప జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సహజ మరణమైన లేదా ఆక్సిడెంట్ జరిగిన వారికి చంద్రన్న భీమా వర్తించేదన్నారు. ఈ ప్రభుత్వంలో రైతులు, రైతు కూలీలు, కార్మికులు ఎక్కువగా ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితిలో కడప జిల్లాలో ఆత్మహత్యలు చేసుకున్న వారి అకౌంట్స్ నేరుగా ఈ ప్రభుత్వం భీమా ద్వారా ఎంత మందికి అమౌంట్ వేశారు. ఎంతెంత డబ్బులు వేశారు అని కడప, కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, బద్వేల్, పులివెందుల నియోజకవర్గాల వారిగా సమాచారం ఇవ్వవలసిందిగా కలెక్టర్ కార్యాలయం ఏటికి సమాచారం హక్కు చట్టం 2005 ప్రకారం అడగడం జరిగిందని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వ యంత్రాంగం ద్వారా ఆత్మ హత్యాలు జరగకుండా చర్యలు తీసుకోని తద్వారా ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా చేయాలనీ కోరారు. ఏది ఏమైనా వైస్సార్ భీమాతో ముఖ్యంగా కడప జిల్లాలో మరణించిన కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలనీ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌డిపిఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాన్ బాషా, మైనారిటీ నాయకులు బాబయ్య పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ 138 వ ఆవిర్భావ దినోత్సవం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా. కడప జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి సుమంత్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం చారు. బండి సుమంత్ కుమార్ మాట్లాడుతూ అన్ని పార్టీలు వారి యొక్క సొంత పార్టీల కోసం పోరాడుతుంటే, కాంగ్రెస్ పార్టీ ఒకటే దేశ ప్రజల కోసం పోరాడుతూ నిరంతరం కృషి చేస్తూ నిరంతరం ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని కాంగ్రెస్ పార్టీతోనే దేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ ప్రొద్దుటూరు నియోజకవర్గం అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ త్యాగాలు చేసిన పార్టీ అని ఈ పార్టీ ఉండడం గర్వం కారణమన్నారు. రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దంకా మోగించబోతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చక్రి, ప్రభు కుమార్, చిన్న, చెన్నయ్య, జగన్, వినోద్, ప్రభు కుమార్, ఖుషి, రాజా, రాజ్ కుమార్, రవికుమార్, భరత్ భరత్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

సత్తా చాటి జాతీయస్థాయికి ఎంపికైన క్రీడాకారులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో 27,28 తారీఖున రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన అండర్ 14,17,19 స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి పోటీలలో సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. టంగ్ టా మార్షల్ ఆర్ట్స్ నందు కోచ్ కొన్నిపాటి వెంకటేష్ అధ్వర్యంలో ఎంపికలు నిర్వహించారు. అండర్-14 బాలుర విభాగంలో కె.హేమంత్ నారాయణ, ఎంవి.గోకుల్ నందన్,డి.నోయల్ స్టర్లిన్, అండర్-17 బాలుర విభాగంలో ధ్రువన్ కుమార్, గౌతమ్ కుమార్, సంతోష్ రెడ్డి, చరణ్ జెర్ లోన్, లోకేశ్వరరెడ్డి, బాలికల విభాగంలో ఎం.హర్షిత, అండర్-19 విభాగంలో చరణేశ్వ రరాజు, ఉపేంద్ర, లోక నితిన్ కుమార్, సాయి యోగేష్, ముని చైతన్య, ముని సాయిశరణ్, ఎంపి కయ్యారని ఎస్ జి ఎఫ్ అండర్-19 జిల్లా కార్యదర్శి శారద పేర్కొన్నారు. వీరు 2024 జనవరిలో 10 నుండి 16 వరకు జాతీయ స్థాయిలో ఢిల్లీలో ఛత్రశాల్ స్టేడియంలో జరిగే పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ పోటీల కార్యక్రమంలో పరిశీలకులు ప్రసాద్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఎద్దుకు అంగన్వాడీల వినతిపత్రం

విశాలాంధ్ర-వేంపల్లె: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి అంగన్వాడీల సమస్యలు పట్టలేదని నువ్వేనా మా సమస్యలు ఆలకించంటూ ఎద్దుకు అంగన్వాడీలు విన్నూతంగా రీతిలో గురువారం వేంపల్లెలో వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలంటూ చేస్తున్న సమ్మె గురువారం నాటికి 17వ రోజుకి చేరింది. దీంతో అంగన్వాడీ మహిళాలు విన్నూతంగా ఎద్దుకు వినతిపత్రం అందజేసి ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి జ్ఞానోదయం కలిగించాలని కోరారు. జీతాలు పెంచాలని సమ్మె చేస్తున్న ముఖ్యమంత్రి తనకు ఏమి కనపడలేదని, వినపడలేదని మౌనంగా కూర్చోవడం బాధకరమని అంగన్వాడీ సంఘాల నాయకులు సరస్వతి,, శైలజా, సావిత్రిలు చెప్పారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించ దంలో సిఎం జగన్ రెడ్డి మొండి వైఖరి ప్రదర్శించడం దుర్మార్గం అన్నారు. అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాత్రమే కోరుతున్నట్లు తెలిపారు. అంగన్వాడీల గ్రాట్యుటీతో పాటు నెలకు 26 వేలు జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఎం జగన్ ప్రదర్శిస్తున్న మొండి వైఖరి విడనాడాలని కోరారు. ఈ సమ్మె కార్యక్రమంలో వేంపల్లె, చక్రాయపేట, వేముల అంగన్వాడీల మహిళాలు పాల్గొన్నారు.

ఫాస్టర్లకు బట్టలు పంపిణి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని అన్ని చర్చిలకు చెందిన పాస్టర్లకు(మత గురువులు) టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి బట్టలను పంపిణి చేశారు. గురువారం ప్రవీణ్‌కుమార్ రెడ్డి స్వగృహంలో ప్రైవేటు పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాదాపు 300మంది పాస్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో కులమతాలకు అతీతంగా అందరు సమానత్వంలో జీవించిన నాడే ఈ సమాజాన్ని ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. మీరు చేసే ప్రార్థనల వల్ల ప్రతి ఒక్కరు శాంతి సమదానంతో సహజీవనం సాగించాలని, అన్నదమ్ముళ్ల కలిసి పోవడం అందరు కలిసి జీవించడం జరుగుతుందన్నారు. రానున్న రాజకీయాలను దృష్టిలో ఉంచుకొని, మంచి వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపించాలని అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ జబీవుల్లా మాట్లాడుతూ మీరు చేసే ప్రార్థనలే దీవెనలుగా ప్రజల ఆశీస్సులు మెండుగా ఉండాలన్నారు. బండి భాస్కర్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, బాబుల్‌రెడ్డి, వెంగలాయిపల్లె శ్రీనివాసులు, పద్మనభరెడ్డి, శ్రీదేవి, మౌనికలు పాల్గొన్నారు. అనంతరం పాస్టర్లకు 300మందికి బట్టలు పంపిణి చేశారు.

చెక్కుచెదరని చెక్కభజన

విశాలాంధ్ర- పులివెందుల: సాంకేతిక పరిజ్ఞానంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రాచీన కాలం నాటి చెక్కభజన చెక్కుచెదర లేదు. నేటికీ పండుగలు, పర్వదినాలు, జాతరలు, తిరునాళ్ళు, చల్లముద్ద వేడుకలు వంటి కార్యక్రమాలలో చెక్కభజన దర్శనమిస్తోంది. హావభావాలతోపాటు సాంఘిక, పౌరాణిక, జానపద కట్టాల నుంచి ఆలపించి గేయాలు ఆకట్టుకుంటాయి. గేయాలకు తగ్గట్టు కళాకారుల అడుగులు కదు అద్భుతంగా ఉంటాయి. ఎంతో ప్రాచుర్యం పొందిన చెక్కభజన వంటి కలలు కొంతకాలం పాటు ఆదరణ కోల్పోయినా ప్రస్తుతం వీటికి పూర్వ వైభవం లభిస్తోంది. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో భజన గురువును పిలిపించుకుని చెక్కభజన నేర్చుకునే వారు. నేర్చుకోవడం పూర్తయిన తర్వాత గురువును సత్కరించడం ఆనవాయితీ. ఈ క్రమంలో గజ్జల పూజ పేరిట కన్నుల పండుగగా ఒక మహోత్సవంలో చెక్కభజన కార్యక్రమం నిర్వహించుకునే వారు. గజ్జల పూజ రోజున బంధుమిత్రదులను ఆహ్వానించడం పరిపాటి. ఇలా కొన్నాళ్లపాటు పల్లెటూర్లలో చెక్క భజన కార్యక్రమాన్ని ఎంచక్కా ఆదరించేవారు. పండుగలు పర్వదినాలే కాకుండా తీరిక దొరికిన సమయంలో చెక్కభజన కార్యక్రమం నిర్వహిస్తారు. ఇలా ఎంతో ప్రాచుర్యం పొందిన చెక్కభజన కార్యక్రమం కాలగమనంలో కొన్నాళ్లపాటు ఆదరణ లేకుండా పోయింది. మాధ్యమిక ప్రసారాలు అధికమైన నేపథ్యంలో చెక్కభజన గురించి పట్టించుకునేవారు కరువయ్యారు. ఇలా చెక్కభజన తో పాటు పండరి భజన, తాళాల భజన, కోలాటం, రంగస్థలం నాటకాలు, సుద్దులు, బుర్రకథ, ఒగ్గు కథ వంటి కార్యక్రమాలు కళారంగానికి వన్నె తెచ్చాయి. కాల గమనంలో మాధ్యమిక ప్రసారాలు ఎక్కువైన క్రమంలో ప్రాచీన కాలం నాటి కలలకు, కళా రంగానికి కొన్నాళ్లపాటు ఆదరించే వారు దూరమయ్యారు. అయితే కాలగమనంలో ఇవి మళ్లీ పునర్దర్శనమవడం అదృష్టం. ప్రస్తుతం ఇటీవల కాలంలో చాలా గ్రామాలలో ముఖ్యంగా ఉత్సవాల సమయంలో వీటిని ప్రదర్శించడం కనిపిస్తోంది. ఏది ఏమైనా కళారంగానికి వన్నె తెచ్చిన చెక్కభజన నేటికీ చెక్కుచెదరలేదని చెప్పడంలో సందేహం లేదు.

పుట్టపర్తిలో భాగవత పారాయణం

విశాలాంధ్ర-పులివెందుల: సత్యసాయి జిల్లా పుట్టపర్తి సత్య సాయి అనుగ్రహ గృహమునందు గురువారం ఒక్కరోజు భాగవత పారాయణం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆశ్రమం నిర్వాహకులు యాగంటి సూర్యనారాయన రెడ్డి మాతృ మూర్తి పెద్ద వరదమ్మ . కుమార్తె సాయిరాగస్విరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు భాగవత సమాజ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ సమాజ శాంతి స్థాపన కోసం ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు అలవరచు కోవాలన్నారు. సత్యం ధర్మం న్యాయం గురించి మన పురాణాలు ఇతిహాసాలు ధర్మ శాస్త్రాలు చెబుతున్నాయన్నారు. మనిషి జీవిత లక్ష్యం, జీవన విధానం గురించి తెలియజేసే సనాతన ధర్మ శాస్త్రాలను ఆచరించాల్సిన కర్తవ్యం మనందరిపై ఉందన్నారు. ఆ దిశగా మన భారతదేశ ప్రాచీన కాలం నాటి సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని కోరారు.

నిత్య అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర-పులివెందుల: చక్రాయపేట మండలం గండి క్షేత్రంలో నిర్వహించే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి పులివెందుల మండలం బసిరెడ్డి పల్లి వాస్తవ్యులు కలంకుంట్ల ఆదినారాయణ రెడ్డి జ్ఞాపకార్థం అయన కుమారులు లక్ష్మీనారాయణ రెడ్డి భార్య లక్ష్మీ కాంత అలాగే రఘునాథ రెడ్డి (యూకే) భార్య విజయలక్ష్మి కుటుంబ సభ్యులు రూ.1,01,116లు విరాళం అందజేశారు. వీరికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రంతో వేద ఆశీర్వ చనం చేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు.

వినియోగదారుల ఇంటివద్దే గ్యాస్ ఈకెవైసి చేయాలి

విశాలాంధ్ర-వేంపల్లె: గ్యాస్ కనెక్షన్లు ఉన్న వినియోగదారులకు ఈకెవైసిని గ్యాస్ ఏజెన్సీలు ఇంటి వద్దకే వచ్చి చేయాలని ఆర్ ఎంపి వైద్యులు కరీముల్లా కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్యాస్ ఏజెన్సీలు గ్యాస్ కనెక్షన్లు ఉన్న లబ్దిదారులు తప్పకుండా ఈకెవైసిని చేయించుకోవాలని చెప్పడంతో గ్యాస్ ఆఫీసు దగ్గరకు లబ్దిదారులు గుంపు గుంపులుగా వెళ్లడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని చెప్పారు. ప్రతి రోజూ గ్యాస్ పంపిణీ చేసే బాయ్ లు అయా ప్రాంతాల్లో తిరుగుతుంటారని వారితోనే ఈకెవైసిని లబ్దిదారులతో చేయిస్తే చాల సులభంగా ఉంటుందని తెలిపారు. లేకపోతే స్పెషల్ డ్రైవ్ కింద గ్యాస్ లో పని చేసే సిబ్బందితో ఈకెవైసి కార్యక్రమం చేపట్టాలని కోరారు.